# కాంతం పెళ్ళి

రచన :
శ్రీ కోళ్ల గోవిందరావు.

అప్పుడే పోస్ట్‌మెన్ ఇచ్చిన శుభలేఖను ఆమూలాగ్రంగా చదివిన శేఖర్ ముఖంలో ఒక్క క్షణం ఆశ్చర్య రేఖలు అలుముకొని, అప్పుడే విడిపోయాయి. వధువు పేరు అప్పటికప్పుడే మూడుసార్లు చూశాడు అతి శ్రద్ధగా. "అవును కాంతం! ఆ కాంతమే-పెళ్ళి! ఈ సారి ఏమౌతుందో" నొసటిని మునివ్రేళ్ళలో రాసుకుంటూ ఆలోచించసాగాడు శేఖర్.

కాంతకీ-శేఖర్‌కీ కాలేజిలో చదువుకునే రోజుల్లోనే పరిచయం-చనువుగా-ఆ తరువాత ప్రేమగా మారింది. కాని శేఖర్ తల్లితండ్రుల ఆజ్ఞ వాళ్ళ వివాహానికి అనకట్ట కట్టడంతో అప్పటికా వివాహ సమస్యకు ఫుల్‌స్టాప్ పెట్టబడింది.

నాటి నుండి వారిద్దరూ భగ్నప్రేమికులయ్యారు. శేఖర్ మగవాడు, కొంత ధైర్యం పుంజుకుని ఆ ప్రేమమత్తులోంచి తేరుకోవడానికి ప్రయత్నించాడు. కాని కాంతం ఆడది! పురుషులు మరిచిపోయినంత తొందరగా స్త్రీ ఏవిషయానయినా మరిచిపోలేదు. అందులోనూ యౌవ్వనంలో నింపుకున్న ఆశలు ఫలించి పక్వానికి వచ్చే తరుణంలో ఆ ఆశలు నిరాశై వికటాట్టహాసం చేస్తుంటే- ఆ స్త్రీ సహజంగా అంతులేని ఆవేదనని అనుభవిస్తుంది. అనుక్షణం కృంగి కృశించిపోతోంది. అస్వతంత్ర్యుడైన శేఖర్ విషయంలో తాను చాలా తొందర పడిందని బాధపడింది. మరిచి పోవడానికి ప్రయత్నించింది కాంతం. మరుపు మనిషికి సహజం! రోజులు దొర్లిపోతున్న కొలదీ కాంతంలో కొద్ది కొద్దిగా మార్పు కనపడసాగింది. అదీ బలవంతంగా తెచ్చిపెట్టుకునే మార్పని ఎవరైనా ఆమె ముఖస్థికిని చూచి వూహించగలరు. పరిస్థితులకు బానిస అయ్యింది కాంతం, కారణం వాళ్ళ పేదరికం!

మొదటి సారిగా విఘ్నమైన ఆమె పెళ్ళిగురించి పదుగురూ పదిరకాలుగా అనుకోసాగారు. లోకులు-కాకులు! వాళ్ళమాటలు మరీ కృంగదీయడంతో జీవితంపై విరక్తి పుట్టింది కాంతంకి. ఆత్మహత్య చేసుకోదలుచుకున్న ఆమె ప్రాణంతో తిరుగాడుతుదంటె కారణం ఆమె తలిదండ్రులే! వాళ్ళకు అన్యాయం-ఈ వయస్సులో వాళ్ళ మనసుల్ని చిత్రవధ చెయ్యడానికి ఆమె మనస్సంగీకరించక-తండ్రి అష్టకష్టాలుపడి కుదిర్చిన సంబంధం చేసుకోవడానికి అంగీకరించింది కాంతం. పెళ్ళికొడుకెవరు, ఎటువంటివారు, ఏం చదివారు, ఆస్తిపాస్తులేమైనా వున్నాయా? అనేకమైన యిటువంటి ప్రశ్నలలో ఏ ఒక్కటైనా ఆమె తండ్రిని అడగలేదు. వాళ్ళమాటలకు మౌనం దాల్చింది కాంతం. మౌనం అంగీకార సూచకంగా అర్ధం చేసుకున్న ఆ వృద్ధ దంపతులు చకచకా పెళ్ళి పనులు సిద్ధం చేసుకోవటంలో మునిగి పోయారు.

వివాహం మనిషి జీవితానికి ఒక మలుపంటారు. కాని, కాంతం విషయంలో ఆ మలుపు మళ్ళీ విషాదంగానే తయారయింది. వివాహమనే ముద్దూ ముచ్చట ఆమె ముఖంలో ఎంత వెదికినా కానరావటం లేదు. ఎవ్వరికీ సంబంధం లేనట్లుగా రోజులు దొర్లి పోసాగాయి.

ఆరోజే కాంతం పెళ్ళిరోజు. అన్ని హంగుల్నీ సమకూర్చుకుని వియ్యాల వారికోసం ఎదురు చూస్తున్న ఆడపెళ్ళివారికి, ఒక చావుకబురు అందింది-పాము కాటువలన పెళ్ళికొడుకు చనిపోయాడని. కళకళ లాడవలసిన ఆ పెళ్ళిఇల్లు క్షణంలోనే కళాహీనమై పోయింది. ఈ వార్త తెలిసిన వెంటనే కాంతాన్ని నలుగురూ నాల్గురకాలుగా ఆడిపోసాగారు. మండే మంటల్లో పెట్రోలు పోసినట్లయింది కాంతం పరిస్థితి. ఏం చెయ్యగలదు కాంతం? అబల! తన దురదృష్టాన్ని నిందించగలదా, లేక పరుల మాటలకు బుద్ధి చెప్పగలదా? వేరొక ప్రక్క తలితండ్రుల మనోవేదన.

ఈ రెండవదెబ్బ కాంతం యొక్క సున్నిహిత హృదయాన్ని మరీ గాయం చేసింది. లేత హృదయం కమిలిపోయింది. వెక్కి వెక్కి కళ్ళు కాచిపోయేలా యేడ్చింది ఒంటిరిగా, కాని ఓదార్చే వారెవరు? "భగవాన్ ఏమిటీ పరీక్ష? ఎందుకు నాపై నీకీ కక్ష? ఏం చేసానని నాకీ శిక్ష, అన్నిటికీ తలవంచి నా తలవ్రాతనుకొని సర్దుకుపోతున్నందుకా" అని మనసులో ఆవేదన పడేది. కనపడని దేవుడు ఆమె మొర ఆలకించాడో ఏమోగాని నెల, తిరక్కుండానే కాంతం తండ్రియొక్క మిత్రుడొకడు కాంతానికి ఒక వరుణ్ణి కుదిర్చాడు. కాంతం

# రచయితలకు మనవి

—♦—

యథారీతిగా నవంబరు నెల 10 వ తేదీకి 'కథాంజలి' దీపావళి సంచిక వెలువడుతుందని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ప్రతి ప్రత్యేక సంచిక ఆకర్షణీయమైన రూపంలో మీముందు సాక్షాత్కరిస్తున్న సంగతి మీకు తెలియందికాదు.

పాఠకుల హృదయాలను చూరగొనాలనే ఆకాంక్షతో ఈ దీపావళి సంచికను సర్వాంగ సుందరంగా బయటికి తీసుకుని రాదలిచాను. దీనికి సంబంధించిన పనికూడా ప్రారంభమయింది.

నా ప్రయత్నానికి అమూల్యమయిన రచయితల ప్రోత్సాహం అవశ్యం కావలసి ఉంటుందని నేను యిక్కడ వేరే చెప్పనక్కర్లేదు. చక్కని కథలతో పాటు రాజకీయ, ఆర్థిక, సాంఘిక, చారిత్రక విషయాల మీద వైజ్ఞానిక కాంతులను ప్రసరించే వ్యాసాలను స్పష్టంగా వ్రాసి రచయితలు 25_9_77 వ తేదీ లోపల అందజేయాలని మనవి. ఏ పరిస్థితులలోను ఈ వ్యాసాలు అచ్చులో మూడు పుటలకు మించకూడదు. రచనలతోపాటు వ్యాసకర్తలు తమ ఛాయా చిత్రాలను కూడా ప్రచురణార్థం పంపాలని కోరుతున్నాను. (ఇదివరకే పంపిన రచయితలు తమ ఫోటోలు పంపవద్దు.) అల్లా పంపుతే పాఠకులకు రచయితల దర్శన భాగ్యం లభించడానికి ఆస్కారం కలుగుతుంది.

దీపావళి సంచిక పని ప్రారంభమయిందని మరొకసారి రచయితలకు మనవిచేస్తున్నాను. వెంటనే వారు తమ వ్యాసాలను పంపి 'కంథాజలి' యొక్క ముందడుగుకు దోహదం చేయాలసిందిగా మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఏ. ఎస్. రాఘవాచారి,

సంపాదకుడు.

కూడ గంగిరెద్దులా తలాడించింది. ఆమె తలి తండ్రులు కూడా గుండెల మీదున్న కుంపటి బరువు తగ్గుతుందని తేలిగ్గా ఒక నిట్టూర్పు విడిచారు. కాని ఆరోజు_అదీ కాంతం పెళ్ళిరోజు వచ్చేసరికి ఆ బరువు రెండింతలైంది. కాంతం అదృష్టం ఆమెను మరోసారి వెక్కిరించింది. మధ్యవర్తైన ఆ పెద్దమనిషి వరుడియొక్క ఆస్తిపాస్తుల్ని, తదితర విషయాలను సేకరించి దురాలోచనతో స్వార్థంతో కాంతాన్ని వరించవలసిన ఆ అదృష్టాన్ని తన కూతురుకు కలిగించాడు.

ఈ తీయని మోసాన్ని గ్రహించేసరికి తల తిరిగి కళ్ళు బైర్లు కమ్మినట్లైంది కాంతం తలి తండ్రులకి. ఇక కాంతం పరిస్థితి చెప్ప నవసరం లేదు, జీవచ్ఛవమే అయింది. కాని విధి కాంతంతో మళ్ళీ పరిహాశించబోయింది. ఈ సారి మొండి పట్టుదలతో నానా అవస్తలు పడి కాంతానికి ఇంకో సంబంధాన్ని కుదిర్చాడు తండ్రి. శుభలేఖ శేఖర్‌కి అందింది.

జీవితంపై విరక్తిపుట్టిన కాంతం ఒక బొమ్మలా కదలాడుతూ వాళ్ళు చెప్పినట్లు నడవసాగింది. ఆమెకే మాత్రం ఈ పెళ్ళి నచ్చలేదు. కారణం ఆమెకా అదృష్టం జీవితంలో లేదని నిర్థారించుకుంది. ఆ విషయమే తలితండ్రులతో చెప్పాలనుకుంది. కాని వారు వినేస్థితిలో లేరని నిశ్చయించుకుని_వాళ్ళ ప్రయత్నంలో వాళ్ళుంటే ఈమె ఏర్పాట్లు ఈమె చేసుకోసాగింది.

"నీకీ జన్మలో పెళ్ళికాదు...నువ్వు దురదృష్టవంతురాలివి, నీ జీవితానికి సుఖశాంతులు లేవు! నువ్వు తలి తండ్రులను చిత్రవధ చేయ్యడానికే పుట్టావు. ఛీ! నీదీ ఒక జన్మమేనా?" సంఘం అంటున్న మాటలు ఆమె చుట్టూచేరి వికటాట్టహాసం చేయసాగాయి అంతే... కాంతం ఒక గదిలోనికెళ్ళి తలుపు మూసుకుంది.

శుభలేక అందుకుని పాతస్నేహితురాల్ని దీవించిపోదామని వచ్చిన శేఖర్‌కి పచ్చటి పసుపుతో, నుదట కల్యాణం తిలకంతో పాదాలకు పారాగితో, కాటుక కనులతో, బుగ్గపై దిస్టిచుక్కతో, జడనిండా కట్టినపూల దొంతరలతో, బంగారు నగలతో, కళకళలాడుతుందనే కాంతం చుట్టూ, వాళ్ళు వాళ్ళందరూ చేరి ఆమె పైపడి శోకాలు తీయడం చూసిన శేఖర్ గుండె ఒక్కసారిగా బ్రద్దలైనట్లయింది. చేతిలోవున్న బేగ్ జారిపోయింది. ఒణకుతున్న కాళ్ళను బలవంతంగా భూమికానించి, ఆ దృశ్యాన్ని చూడలేక కళ్ళు మూసుకున్నాడు శేఖర్!